www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

ఆదివారం 17, ఆగస్టు 2025 పేజీలు: 04



# ఓ తల్లి ఆవేదన

- కొడుకు చదువు కోసం సాయం చేయండి
- ఢిల్లీ వర్సిటీలో సీటు సాధించిన కొడుకు వంశీ
- ఫీజు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు
- ఆదుకోవాలని తల్లి వేడుకోలు

పాలకుర్తి, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-ఆగస్టు 16:

ఢిల్లీ యూనివర్సిటీలో సీటు సాధించిన తన కొడుకు ఫీజులు కట్టలేక ఓ తల్లి బాధపడుతోంది. ఫీజు కట్టే చివరి తేదీ దగ్గర పడుతుండడంతో ఏం చేయాలో అర్థం కాక సతమతమవు తోంది. వివరాల్లోకి వెళ్తే.. జనగామ జిల్లా పాలకుర్తి మండలం కొండాపురం పెద్ద తండాకు చెం దిన భూక్య మాజికి ఇద్దరు కూతుర్లు, ఓ కుమారుడు ఉన్నారు. 20 ఏళ్ల నుంచి భర్తకు మతిస్థి మితం లేకపోవడంతో ఇండ్లల్లో, హెూటల్లో పనిచేస్తూ మాజి తన కూతుర్లిద్దరిని డిగ్రీ వరకు చది వించి పెళ్లి చేసింది. చివరివాడైన కొడుకు వంశీని ఇంటర్ వరకు చదివించింది. ఇటీవలే వంశీ ఆలిండియా ప్రవేశ పరీక్ష రాసి ఢిల్లీ యూనివర్సిటీలో బీఏ ఆనర్స్ పొలిటికల్ సైన్స్ కోర్సులో సీటు సాధించాడు. అడ్మిషన్, హాస్టల్ ఫీజు లక్ష రూపాయలకు పైగా ఉండటంతో అంత డబ్బు కట్టలేక వంశీ ఇబ్బంది పడుతున్నాడు. ఈ నేపథ్యంలోనే తన కొడుకు చదువుకు సహకరించాలని తల్లి మాజీ దాతలను వేడుకుంటోంది. దాతలు 7674852691 (భూక్య కళ్యాణి) నెంబర్‌కి ఫోన్ పే చేసి తన కొడుకు పై చదువులకు సహాయం చేయాలని కోరుతోంది పేద తల్లి మాజి.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



తొర్రూరు, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి /ఒరుగంటి సైదులు)-ఆగస్టు 16:

కృష్ణాష్టమి వేడుకలు పాలకుర్తి నియోజకవర్గంలోని ఆయా ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. చిన్ని కృష్ణుడి వేషధారణలో చిన్నారులు, గోపికల వేషంలో అమ్మాయిల అలంకరణలు ఆకట్టుకున్నాయి. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ ఉట్టి కొట్టి సంబరాలు చేసుకున్నారు. శ్రీకృష్ణ భగవానుడు ప్రజలకు ఆయురారోగ్యాలు, సకల సౌభాగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నారు. అన్ని విషయాల్లో మనకు స్ఫూర్తినిచ్చే శ్రీకృష్ణ తత్వాన్ని సరిగ్గా అర్థం చేసుకుంటే ప్రతి అంశంలో విజయం సాధించవచ్చన్నారు. కృష్ణాష్టమి సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. గురువులా నేర్పిస్తూ, స్నేహితుడై నిలుస్తున్న నందగోపాలుని ఆశీస్సులతో ప్రజలంతా ఆనందంగా జీవించాలని ప్రార్థించారు.

# వనపర్తిలో కృష్ణాష్టమి



వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్):

తన లీలలతో భక్తి, జ్ఞానం, యోగం, మోక్షం గురించి ప్రపంచానికి తెలియజేసిన శ్రీకృష్ణ పరమాత్మ పుట్టిన శుభదినం శ్రీ కృష్ణాష్టమి. దీనినే కృష్ణ జన్మాష్టమి అని కూడా పిలుస్తారు. అంతే కాదు గోకులాష్టమి, శ్రీకృష్ణ జయంతిగా కూడా అందరూ విశేషంగా తమ ఇండ్లల్లో జరుపుకుంటారు. ఇందులో భాగంగానే వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రతి కాలనీలో ప్రతి ఇంట్లో తల్లులందరు తమని తాము దేవకి, యశోదలుగా భావించుకుంటూ తమ బిడ్డలను శ్రీకృష్ణుడి ప్రతిరూపాలుగా భావించి వేడుకలు జరుపుకున్నారు. పట్టణంలోని నంది హిల్స్ లో గల సునంద నిలయంలో కల్పన, సుమన్ రెడ్డి దంపతుల కూతురు సహస్ర రెడ్డి (స్వీటీ) గోపిక గా అనిత, సుధాకర్ యాదవ్ దంపతుల కుమారుడు తనూజ్ (బబ్బు) ను కృష్ణుడి వేషధారణలో చక్కగా పంచే కట్టి, నిలువు నామాలు పెట్టి, చేతిలో వేణువును పట్టించి చక్కటి అలంకరణ చేసి మురిసిపోయారు. అలాగే పక్కింటికి శ్రీలక్ష్మి, శ్రీకాంత్‌రెడ్డి దంపతులు ఉదయాన్నే లేచి అభ్యంగన స్నానమాచరించి, పసుపు కుంకుమలతో గడపలను పూజించి శ్రీకృష్ణ పరమాత్మను తమ ఇంటిలోకి ఆహ్వానిస్తూ కృష్ణుడి పాదాల అచ్చులు నడకదారిలో బండలపై వేశారు. అనంతరం చిన్ని కృష్ణుని విగ్రహానికి పంచామృతాలతో అభిషేకం చేసి ఆ తర్వాత గోరువెచ్చని నీటితో అభిషేకం చేసి చక్కగా పట్టు వస్త్రాలు కట్టి ఆభరణాలు పెట్టి అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

# నేను ఎవర్నీ శత్రువుగా చూడను

- నేను ఎవరినైనా శత్రువుగా చూడాలని అనుకున్నా, వాళ్లకు ఆ స్థాయి ఉండాలి
- తెలంగాణ సమాజం కవులకు, పోరాటానికి స్ఫూర్తినిచ్చిన గడ్డ
- ఉద్యమంలో ప్రజలకు స్ఫూర్తిగా నిలిచిన వారు గూడ అంజన్న, దశరథి, కాళోజీ, అందెశ్రీ, గద్దర్, గోరెటి వెంకన్న
- నిజమైన ఎవ్వరూ మేము ఉద్యమకారులం అని చెప్పుకోవడం లేదు
- అందెశ్రీ రచించిన హసిత భాష్పాలు పుస్తక ఆవిష్కరణ: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఆగస్టు16:

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళ్యాణ్ నగర్ జెన్కో ఆడిటోరియంలో కవి అందె రాసిన హసిత భాష్పాలు పుస్తకాన్ని ఆవిష్కరించారు. పుస్తక రచయిత శ్రీ రామ్ పాలమూరుకు చెందినవాడని తెలంగాణ కవులకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిచ్చే భూమి అని ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. నిజమైన కార్యకర్తలు ఎప్పుడూ తాము కార్యకర్తలమని చెప్పుకోలేదని, అందె శ్రీ లెక్కలేనన్ని మందికి స్ఫూర్తినిచ్చినప్పటికీ తనను తాను ఒకరిగా ఎలా గుర్తించుకోలేదని సీఎం గుర్తు చేసుకున్నారు. కొందరు కార్యకర్తలుగా ప్రకటించుకున్నప్పటికీ, గూడ అంజయ్య, అందె శ్రీ, గద్దర్, గోరేటి వెంకన్న వంటి కవులు నిజంగా తెలంగాణ స్ఫూర్తిని రగిలించారని ఆయన పేర్కొన్నారు. తన సొంత రాజకీయ ప్రయాణాన్ని ప్రస్తావిస్తూ, ముఖ్యమంత్రి ఇలా గుర్తు చేసుకున్నారు, "నా ప్రయాణం 2006లో ప్రారంభమైంది, 17 సంవత్సరాలలోపు నేను ముఖ్యమంత్రిని అయ్యాను. తెలంగాణ ప్రజలు నాకు ఈ అవకాశాన్ని ఇచ్చారు, మరియు నేను దానిని వారి పురోగతి కోసం మాత్రమే ఉపయోగిస్తాను, వ్యక్తిగత కక్ష సాధింపు కోసం కాదు. నా విజయం నా ప్రత్యర్థులను బాధపెడుతుంది మరియు నేను ముఖ్యమంత్రిగా చేసే ప్రతి సంతకం వారి హృదయాలపై ఒక ముద్రలా అనిపిస్తుంది." ఒక ప్రతీకాత్మక క్షణాన్ని గుర్తుచేసుకుంటూ, 109 దేశాల మహిళలను జయ జయ హే తెలంగాణ అని పాడేలా చేశానని, వారు తెలంగాణ తల్లి ముందు తలవంచేలా చేశానని ఆయన అన్నారు. నిజమైన అభివృద్ధి గాజు టవర్లలో లేదా పెయింట్ చేసిన గోడలలో కాదు, పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా చూసుకోవడంలో ఉందని ముఖ్యమంత్రి నొక్కి చెప్పారు. "4 లక్షల ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు మరియు చక్కటి బియ్యం పంపిణీ ద్వారా, మేము పేదల గౌరవాన్ని బలోపేతం చేసాము" అని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి తెలంగాణ భవిష్యత్తు కోసం తన దార్శనికతను పునరుద్ఘాటించారు.



## అప్రమత్తంగా ఉండాలి

- క్షేత్ర స్థాయిలో అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలి
- లోతట్టు ప్రాంతాల ప్రజలను సహాయక శిబిరాలకు తరలించాలి
- రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటిమట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలి
- అంటు వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టాలి
- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఆగస్టు16:

భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో ముఖ్యమంత్రి ఉదయం ఉన్నతాధికారులతో మాట్లాడారు. వాతావరణ శాఖ అందంచిన సమాచారం మేరకు 15 జిల్లాల్లో అధిక వర్షపాతం మిగతా జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైందని తెలిపారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించామని, వారు కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపట్టాలని తెలిపారు. తాజా పరిస్థితులపై అధికారులతో మాట్లాడినప్పుడు ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉంటూ, లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలి. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాల. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలి. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలి. పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలి. వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలి. వైద్యారోగ్య శాఖ తగినంత మందులు అందుబాటులో ఉంచుకోవాలి. అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం చోటుచేసుకోకుండా జాగ్రత్తలు వహించాలి. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీ రాజ్, ఆర్అండ్‌బీ, వైద్యారోగ్య, పురపాలక, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది స్పందించాలి.



## హైదరాబాద్‌లో శిబూసోరెన్ భవన్ నిర్మిస్తాం

- శిబూసోరెన్ సిద్ధాంతాలు దేశ ప్రజలకు స్ఫూర్తి
- శిబూసోరెన్ కుటుంబానికి సీఎం రేవంత్ సంతాపం

జారండ్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఆగస్టు16:

దేశం గర్వించదగిన గిరిజన నేత, దిషోం గురు, జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబుసోరెన్ కి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. శిబుసోరెన్ స్వంత గ్రామం జార్ఖండ్ రామ్‌గఢ్ జిల్లాలోని నమ్రాలో సంప్రదాయ గిరిజన ఆచారాలతో నిర్వహించిన దిషోం గురు శ్రద్ధాంజలి కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా శిబుసోరెన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి సేవలను స్మరించుకున్నారు. శిబు సోరెన్ జార్ఖండ్‌కు మాత్రమే కాకుండా దేశంలోని గిరిజన, అణగారిన వర్గాల పక్షాన బలమైన స్వరం వినిపించారని, వారి జీవితం ఆ వర్గాల కోసం అంకితం చేశారని కొనియాడారు. గిరిజన సమాజ ప్రయోజనాల కోసం శిబుసోరెన్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా శిబు సోరెన్ కుమారుడు, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ తో పాటు కుటుంబ సభ్యులకు వ్యక్తిగతంగా ముఖ్యమంత్రి సంతాపాన్ని ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## మార్వాడీలు మనలో ఒకరు

- వారిని వెళ్లగొట్టే హక్కు ఎవరికీ లేదు
- బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనక్కి తగ్గేది లేదు
- రాజగోపాల్ రెడ్డి ఏ ఉద్దేశంతో మాట్లాడారో తెలుసుకుంటాం
- తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఆగస్టు16:

మార్వాడీ గో బ్యాక్" అంశంపై, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలపై తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. మార్వాడీలు మన దేశానికి చెందినవారని, వారంతా మనలో ఒకరని, అలాంటి వారిని వెళ్లగొట్టే హక్కు ఎవరికీ లేదని ఆయన స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తి లేదని ఆయన తేల్చి చెప్పారు.కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యవహారంపై ఆయన స్పందిస్తూ.. రాజగోపాల్ రెడ్డి ఏ ఉద్దేశంతో మాట్లాడారో తెలుసుకుంటామని వెల్లడించారు. ఈ వ్యవహారాన్ని క్రమశిక్షణ కమిటీ చూసుకుంటుందని తెలిపారు. తనకు మంత్రి పదవి ఇస్తామనే హామీతోనే పార్టీలో తిరిగి చేర్చుకున్నారని, తాను పార్టీలో చేరినప్పుడు ఇద్దరం అన్నదమ్ములం ఉన్నామనే విషయం తెలియదా అని రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ పైవిధంగా స్పందించారు.



# ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటా

- ప్రజలు ఏ సమస్య ఉన్న ఎవరి వద్దకు వెళ్లి పైరవీలు చేయాల్సిన అవసరం
- నిరభ్యంతరంగా నన్ను సంప్రదించవచ్చు
- అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఆగస్టు16:

వరంగల్ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటామని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. హన్మకొండ రాంనగర్ లోని తమ నివాసంలో శనివారం ప్రజల నుంచి వినతులను విజ్ఞప్తులను స్వీకరించారు. ప్రజల సమస్యలను సావధానంగా వింటూ అప్పటికప్పుడే సంబంధిత శాఖ అధికారులతో మంత్రి మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ప్రజలు ఏ సమస్య ఉన్న ఎవరి వద్దకు వెళ్లి పైరవీలు చేయాల్సిన అవసరం లేదని, నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చన్నారు. తమది పేదల ప్రభుత్వమని పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని ఆమె అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేయడమే మా లక్ష్యం అని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు భారీ వర్ష సూచన కారణంగా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏలాంటి ఆపద సమయంలోనైనా కొండా దంపతుల ఇంటి తలుపులు ఎల్లవేళలా తెరిచే ఉంటాయని, కొండా దంపతులు కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటారని, కార్యకర్తలను, నాయకులను కొండా దంపతులు కంటికి రెప్పలా కాపాడుకొని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటారన్నారు.



# ఉత్తమ సేవలకు ఘన సత్కారం

## -అభినందనలు తెలిపి శాలువాతో ఘన సన్మానం చేసిన మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ గా అత్యుత్తమ సేవలు అందించిన డిఎస్పి వెంకటేశ్వరరావుకు ఘన సత్కారం లభించింది. 79వ స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని జిల్లాలో వివిధ శాఖల అధికారులకు ఉత్తమ సేవా పథకాలను అందజేశారు. ఈ మేరకు శుక్రవారం స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జండావిష్కరణకు ముఖ్య అతిథిగా వచ్చిన ఎమ్మెల్సీ, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు మేఘారెడ్డి, మధుసూదన్ రెడ్డిల



చేతుల మీదుగా జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడుతూ భవిష్యత్తులో పదోన్నతి పొంది ప్రజలకు మరింత సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ నేపథ్యంలోనే శనివారం వనపర్తి మార్కెట్ చైర్మన్ బండారు శ్రీనివాస గౌడ్, మాజీ కౌన్సిలర్ బ్రహ్మం



చారి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు యాపర్ల రామ్ రెడ్డిలు ఆయనను తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి మిఠాయి తినిపించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## మాజీ శాసనసభ్యులు చిలుముల విట్టల్ రెడ్డి 109వ జయంతి

**నేటి ఫోకస్ కొడిపల్లి కృష్ణ తేది 16 ఆగస్టు**

కామ్రేడ్ మాజీ శాసనసభ్యులు చిలుముల విట్టల్ రెడ్డి 109వ జయంతి సందర్భంగా జిల్లా గ్రంధాలయ చైర్మన్ సువాసిని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ విట్టల్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించరు. వారు మాట్లాడుతూ విట్టల్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తామని , చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. పేదల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా ఆ మహనీయుని సేవలు మరువలేనివని విట్టల్ రెడ్డి హయాములో గ్రామ గ్రామాన ఆయన సేవలు నిరుపేదలకు అందించిన గొప్ప మహనీయుడు విట్టల్ రెడ్డి అన్నారు ఆ మహనీయుని సేవలు గుర్తుచేస్తూ ఆయన అడుగుజాడల్లో నడుస్తామని తెలిపారు. జై కామ్రేడ్ జై జై కామ్రేడ్ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కౌడ శ్రీనివాస్ గుప్తా, సంఘ సేవకులు గంగాధర్, చిరంజీవి, శ్రీనివాస్, జగన్, కిషోర్ గౌడ్, రాజు, సునీల్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# పొలం దారి పట్టి.. మృత్యు ఒడిలోకి

**పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 16**



జీవనాధారం అయిన పొలం ఒక రైతు ప్రాణాల కే తెరదించింది. కష్టపడి చెమటోడ్చి కుటుం బాన్ని నెట్టుకొస్తున్న రైతు బావిలో పడి మృతి చెందడంతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల పరిధిలోని పోచంపల్లి గ్రామానికి చెందిన రైతు సుధగాని కొండయ్య (48) శనివారం ఉదయం పొలానికి వెళ్లి తిరిగి రాకపోవడంతో అనుమానం కలిగింది. అనం తరం స్థానికులు వెతకగా, అతని మృతదేహం వారి వ్యవసాయ బావిలో తేలియాడుతూ కన్పించింది.

**కుటుంబంలో వరుస దుర్ఘటనలు**

సుధగాని కొండయ్య, భార్య స్వరూప దంపతులకు ఐదు ఎకరాల పొలమే జీవనాధారం. కష్టపడి పంటలు సాగుచేసుకుంటూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. అయితే కొన్నేళ్లుగా ఈ కుటుంబం వరుస విషాదాలను ఎదుర్కొంటూనే ఉంది. నాలుగేళ్ల క్రితం వారి కుమారుడు అఖిల్ ఓ ప్రమాదంలో మృతి చెందాడు. కుమారుడిని కోల్పోయిన తల్లిదండ్రులు తీవ్ర మానసిక వేదనను ఎదుర్కొంటూ జీవనం సాగిస్తుండగా, ఇప్పుడు కుటుంబానికి అండగా నిలుస్తున్న కొండయ్య కూడా ఇలాగే ప్రాణాలు కోల్పోవడం ఆ కుటుంబాన్ని ఈ సంఘటన మరింత దెబ్బతీసింది.

**సంఘటన వివరాలు**

పోలీసులు తెలిపిన ప్రకార.. శనివారం ఉదయం కొండయ్య పొలానికి వెళ్లాడు. మధ్యాహ్నం భోజనానికి రాకపోవడంతో కూతురు అపర్ణ ఫోన్ చేసింది. కానీ స్పందన లేకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు, గ్రామ స్థులు వెతకసాగారు. చివరకు కొండయ్య మృత దేహం తన పొలంలో ఉన్న బావిలో కన్పిం చడంతో కన్నీటి పర్యవసానంగా మారింది.

**భార్య స్వరూప బాధాకర స్థితి**

భార్య స్వరూప కాన్వాయిగూడెం గ్రామంలో బంధువు మృతి చెందగా అక్కడకు వెళ్ళింది. భర్త మరణవార్త విని కన్నీటి పర్యవసానమైంది. కుమారుడి మరణం తర్వాత భర్తనే కుటుంబానికి అండగా నిలుస్తారని భావించిన ఆమెకు ఈ ఘటన మానసికంగా పెద్ద దెబ్బతీసింది.

**పోలీసులు కేసు నమోదు**

భార్య స్వరూప ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎస్సై క్రాంతికిరణ్ మాట్లాడుతూ.. "రైతు కొండయ్య మృతిచెందిన విషయంలో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ప్రమాదానికి కారణాలు దర్యాప్తులో తేలుతుందన్నారు.

**గ్రామంలో దుఃఖం**

ఒక కుటుంబంలో వరుసగా చోటుచేసుకున్న విషాదాలు స్థానికులను కుదిపేశాయి. గ్రామంలో ఎవరిని అడిగినా "బాధలతో కొట్టుమిట్టాడుతున్న ఈ కుటుంబానికి మరిన్ని దుఃఖాలు ఎందుకు రావాలి?" అనే ప్రశ్నే వినిపిస్తోంది. పొలమే ప్రాణాధారం అయినా అదే ప్రాణాలను బలి తీసుకోవడం హృదయ విదారకమైందని గ్రామస్తులు చెబుతున్నారు.



# అలరించిన గోపికృష్ణుల వేషధారణ

**ఫోకస్ న్యూస్ కౌడిపల్లి ఆగస్టు 16:**



మండల కేంద్రమైన కౌడిపల్లి లో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా చిన్నారులు గోపికృష్ణుల వేషధారణ అలరించింది. కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా చిన్న వయసులోని పిల్లలు గోపిక, కృష్ణుల వేషధారణలో కొత్తదనంతో బడికి వచ్చే పిల్లలు వేషాదనలో కనిపించడంతో పలువురిని అలరించింది. లక్ష్మి కుమార్ దంపతుల పిల్లలు భవ్య శ్రీ రిషికేష్, జ్యోతి జై గౌడ్ దంపతుల పిల్లలు శ్రీ రితుపర్ణ, మనన్ గౌడ్ లు శ్రీకృష్ణుల వేషధారణ ఆకట్టుకుంది.

# బాధిత కుటుంబానికి అండగా

**పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 16**



చిన్ననాటి స్నేహం జీవితాంతం నిలిచే అనుబంధం. సంక్షోభ సమయంలో మిత్రుని కుటుంబానికి అండగా నిలవడం నిజమైన మిత్రబంధం గొప్పతనాన్ని చాటుతుంది. అదే బంధాన్ని అవుతాపురం గ్రామానికి చెందిన యువకులు మరోసారి మనసును హత్తుకునేలా నిరూపించారు.

పెద్దవంగర మండలం అవుతాపురం గ్రామానికి చెందిన గద్దల సంపత్ (35) ఇటీవల ఆకస్మికంగా మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న 2009%-%10 విద్యా సంవత్సరం పదో తరగతి సహ విద్యార్థులు ఒక్కొక్కరు కొంత మొత్తాన్ని జమచేసి, మొత్తం రూ.21 వేల ఆర్థిక సాయాన్ని సంపత్ కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ %-% "మా మిత్రుడు అకాల మరణం చెందడం బాధాకరం. కుటుంబానికి తోచినంత సాయం అందించాం. భవిష్యత్తులో సంపత్ పిల్లల చదువులకు కూడా అండగా ఉంటాం" అని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో హరిశంకర్, అసలంత్ పాషా, శ్రీకాంత్, రాజు, నవీన్, అశోక్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సతీష్ యాదవ్‌కు డాక్టరేట్ ప్రదానం

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్: వనపర్తికి చెందిన అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. 25 సంవత్సరాలుగా సమాజ సేవ, ప్రజా సమస్యలపై 18 ఏళ్లపాటు రాజీలేని పోరాటానికి తగిన గుర్తింపు లభించిందని ఆయన చెప్పారు. గ్లోబల్ అక్రిడిటేషన్ కౌన్సిల్, పాండి యూనివర్సిటీ ఆధ్వర్యంలో యునైటెడ్ నేషన్.. నేషనల్ పీస్ యూనివర్సిటీ వారిచే శనివారం పాండిచ్చేరిలో గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసినట్లు ఆయన తెలిపారు. తన లీలలతో భక్తి, జ్ఞానం, యోగం, మోక్షం గురించి ప్రపంచానికి తెలియజేసిన శ్రీకృష్ణ పరమాత్మ పుట్టినరోజున డాక్టరేట్ అందుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నానని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.



# మాజీ ఎమ్మెల్యే దుగ్యాల సేవలు అభినందనీయం

## -తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి

తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు ఆగస్టు 16





చెన్నూరు (పాలకుర్తి) మాజీ ఎమ్మెల్యే దివంగత నేత దుగ్యాల శ్రీనివాసరావు సేవలు అభినందనీయమని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో దుగ్యాల శ్రీనివాసరావు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు వెల్తూరి మల్లేశం, సభ్యులు మిట్టకోల లక్ష్మణ్ ల ఆధ్వర్యంలో నిర్వహించినమహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామ సహాయం కిషోర్ రెడ్డి లతో కలిసి ఆయన మాట్లాడుతూ గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో వేలకోట్ల రూపాయలు తెచ్చి తొర్రూరు, పాత చెన్నూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన మహానీయుడని అన్నారు. నియోజకవర్గంలోని గ్రామాలు, తండాలకు రోడ్లు,తొర్రూరులో జూనియర్ సివిల్ కోర్టు, డిగ్రీ కళాశాల,మున్సిపాలిటీ భవనం, సెంట్రల్ లైటింగ్ లాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, రైతుల కోసం సబ్ స్టేషన్ ల నిర్మాణానికి కృషి చేశాడని కొనియాడారు. దుగ్యాల లాంటి మంచి నాయకున్ని ఈ ప్రాంత ప్రజలు కోల్పోయారని అన్నారు. ఆయన ఆశ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.సుమారు 800 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షులు సుంచు సంతోష్, ఏఎంసీ వైస్ చైర్మన్ గుగులోత్ బట్టు నాయక్, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెరుగు మల్లేశం గౌడ్, కాంగ్రెస్ నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, దేవరకొండ శ్రీనివాస్, నలుగురి రామలింగం, చిట్టిమల్ల మహేష్, వేల్పుల ఐలయ్య,అంగన్వాడీ టీచర్లు శైలజ, సుకన్య, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



## మెదక్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు గా నియామక పత్రం అందుకుంటున్న వెల్మకన్న మాజీ సర్పంచ్ రాజేందర్

ఫోకస్ న్యూస్ కౌడిపల్లి కృష్ణ 16/08/2025

కౌడిపల్లి మండల కేంద్రంలోని వెలుమకన్య గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాజేందర్ శనివారం మెదక్ జిల్లా బిజెపి కార్యాలయంలో మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ మరియు ఒబిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్న రమేష్ గౌడ్ గార్ల చేతుల మీదుగా మెదక్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు గా నియామక పత్రం అందుకుంటున్న వెల్మకన్న మాజీ సర్పంచ్ రాజేందర్.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

## - కుటుంబంలో విషాదం

పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు ఆగస్టు 16



కుటుంబ భవిష్యత్తు కోసం నగరంలో వలస జీవనం సాగిస్తున్న ఓ మహిళ దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదానికి బలైపోయింది. ఈ ఘటన పెద్దవంగర మండలంలో విషాదాన్ని మిగిల్చింది.

మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం కాన్వాయిగూడెం గ్రామానికి చెందిన తండాల మంజుల (38), భర్త సమ్మయ్యతో కలిసి జీవనోపాధి కోసం హైదరాబాద్ వలస వెళ్లారు. శుక్రవారం రాత్రి రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా వెనుక నుంచి వేగంగా వచ్చిన ద్విచక్రవాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది.

మంజుల మృతి వార్త తెలిసిన వెంటనే స్వగ్రామంలో, కుటుంబంలో శోకసంద్రము నెలకొంది. భర్త సమ్మయ్యతో పాటు ఆమెకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతదేహానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, నాయకులు రంగు మురళి, సంకేపల్లి రవీందర్ రెడ్డి, స్థానికుడు ముక్తార్ పాషా పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు.

# వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు ఆగస్టు 16



మండలంలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తగా ఉండాలని తహసీల్దార్ మ హేందర్, ఎంపీడీఓ వేణుమాధవ్ సూచించారు. శనివారం మండలంలోని పలు చెరువులను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో 37 చెరువులు, కుంటలు ఉండగా బొమ్మకల్లు, చిట్యాల, వడ్డెకొత్తపల్లి, కొరిపల్లి, చెరువులు సహా అనేక కుంటలు అలుగులు పారుతున్నాయని తెలిపారు. జిల్లాకు ప్రభుత్వం రెడ్ అలెర్ట్ గా జారీ చేసిందన్నారు. వాహనాలు, నెమ్మదిగా నడపాలని, చెట్లు, శిథిల భవనాలు, వాగులు వంకలు, చెరువుల వద్దకు వెళ్లవద్దని హెచ్చరించారు. రైతులు విద్యుత్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, అత్యవసరం అయితేనే బయటకు రావాలని సూచించారు.



# బోనాల పండుగకు ముస్తాబవుతున్న ముత్యాలమ్మ ఆలయం

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 16:

ఈనెల 19వ తేదీన అచ్చంపేట నియో జకవర్గం అమ్రా బాద్ మండలం మన్ననూరు గ్రామంలోని మంగ ళవారం రోజున అంబేద్కర్ కాలనీ వాసులు పెద్ద ఎత్తున బోనాల పండుగకు సంసిద్ధమవుతున్నారు. గ్రామ కుల దేవత ముత్యాలమ్మ గుడి ఏర్పాట్లు శరవేగంగా చేపడుతున్నారు. శనివారం మంతటి పెద్ద సాయిలు జ్ఞాపకార్థంగా చిన్న కుమారుడు మంతటి వెంకటరమణ ఆలయానికి కలర్స్ వేయించడం జరిగిందనీ కమిటీ నిర్వాహకులు తెలిపారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఇండ్లను శుద్ధి చేసుకుంటూ, కలర్స్ వేస్తూ పండుగ బిజీలో మునిగిపోయారు. దాదాపు బోనాల పండుగ గ్రామంలోని వెళ్ళాక 16 సంవత్సరాల పైబడి అవుతుందని కాలనీ పెద్దలు తెలిపారు. ఈ బోనాల పండుగకు పెద్ద ఎత్తున చుట్టూ బంధువులను పిలిపించుకోవడానికి కాలనీవాసులు సిద్ధంగా ఉన్నారని పెద్దలు అంటున్నారు.

# మైసమ్మ ఆలయానికి ప్రత్యేక బస్సు సౌకర్యం...

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 16:






ఇకముందు నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం పరిధిలో ఉన్న నాయన పల్లి మైసమ్మ ఆలయానికి ఇక ముందు ప్రతి ఆదివారం అచ్చంపేట ఆర్టీసీ డిపో నుండి సేవలను ఉదయం నుండి సాయంత్రం వరకు అందించడం జరుగుతుందని అచ్చంపేట డిఎం శనివారం ఒక ప్రకటనలో తెలిపాడు. ఉదయం 6:30 నుండి సాయంత్రం 6:30 వరకు ఆర్టీసీ సేవలను ప్రయాణికులకు, భక్తులకు అందుబాటులో ఉంచడం జరుగుతుందని డిఎం అన్నారు. ఈ అవకాశాన్ని జాతరకు వచ్చే ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.